విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి

బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

శంకుస్థాపన చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

ఎల్కతుర్తి, నవంబర్ 16 : విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉండేలా ఉపాధ్యాయులు తీర్చి దిద్దాలని బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. మండల కేంద్రంలో కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో రూ.3.25కోట్లతో జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్బా, మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు 40శాతం మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచినట్లు తెలిపారు. అధ్యాపకులు విద్యార్థులను తమ పిల్లలు అనుకొని విద్య నందించాలని సూచించారు. తెలంగాణలో 1,029 గురుకులాలు, 3వేలకు పైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హాస్టళ్లు ఉన్నట్లు తెలిపారు. అన్ని పాఠశాలల్లో గడ్డి, చెట్లు లేకుండా ఉపాధిహామీ ద్వారా క్లియర్ చేయాలని సూచించారు. పాఠశాలల్లో పండ్ల చెట్లను పెంచాలన్నారు. ఈ సందర్భంగా బలగం సినిమా కొమురమ్మ పాడిన పాట విద్యార్థులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, డీసీవో సునీత, ఈఈ జాలి నరేందర్‌రెడ్డి, ఎంపీడీవో విజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ అనితాదేవి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, నాయకులు సుకినె సంతాజీ, గోలి రాజేశ్వర్‌రావు, బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

భవిష్యత్‌లో ఆయిల్‌పామ్‌దే అగ్రస్థానం

రైతులతో సమావేశమైన సుధారెడ్డి

హనుమకొండ సబర్బన్, నవంబర్ 16 : రానున్న రోజుల్లో రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో ఆయిల్ పామ్ రైతులు అధిక లాభాలు పొందనున్నారని కేఎన్ బయోసైన్స్ ఎండీ సుధారెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని దామెరలో ఉద్యానవన శాఖ అధికారులతో కలిసి రైతు సదస్సు నిర్వహించారు. ఆయిల్ కొరత నివారించేందుకు ఆయిల్‌పామ్ సాగును కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. ప్రస్తుతం ఆయిల్‌పామ్ గెలలకు రూ.20వేలకు పైగా ధర పలుకుతోందని, ఎకరాకు రూ.2లక్షలకు పైగా ఆదాయం రానుందని వివరించారు. ఆయా మండలాల్లో ఆయిల్‌పామ్ సాగు ప్రకారం కొనుగోలు కేంద్రాలను పెంచుతామన్నారు. ఉద్యానవనశాఖ సాంకేతిక అధికారి రాకేశ్, హెచ్‌వో సుస్మిత, కేఎన్ బయోసైన్స్ జిల్లా మేనేజర్ రంజిత్, రైతులు చల్లా సమ్మిరెడ్డి, ఎడ్ల రవీందర్‌రెడ్డి, పండగ తిరుపతి, ఎడ్ల చంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

నేడు సీపీ స్టార్ టెస్ట్

న్యూశాయంపేట : కోటా–రాజస్థాన్ జాతీయస్థాయి నీట్, ఐఐటీ కోచింగ్ సెంటర్ కెరీర్ పాయింట్ (సీపీ) వరంగల్ బ్రాంచ్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈనెల 17న ఉదయం 10.30 నుంచి 12గంటల వరకు సీపీ స్టార్ టాలెంట్ టెస్ట్–2025 నిర్వహిస్తున్నట్లు బ్రాంచ్ చైర్మన్ కరుణాకర్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన వారికి రూ.1.5 కోట్ల విలువైన స్కాలర్‌షిప్‌లు, రివార్డులు, పూర్తి ఫీజు మినహాయింపు ఉంటాయన్నారు. ఈ ఏడాది వరంగల్ బ్రాంచ్ పలువురు విద్యార్థులు అత్యుత్తమ విద్యాసంస్థల్లో చేరారని, బ్రాంచ్ డైరెక్టర్లు మధుపాల్, శ్రీనివాస్ అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

గ్రూప్-3 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

హనుమకొండ, నవంబర్ 16 : ఈ నెల 17, 18వ తేదీన జరుగనున్న గ్రూప్–3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, రూట్ ఆఫీసర్స్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 83 పరీక్షా కేంద్రాల్లో 33,456 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. ఉదయం 9.30 గంటల తర్వాత, మధ్యాహ్నం 2.30గంటల తర్వాత పరీక్షా కేంద్రంలోకి అనుమతించరన్నారు. తమకు కేటాయించిన కేంద్రాలకు అధికారులు ముందురోజే చేరుకొని సదుపాయాలను పరిశీలించాలని కోరారు. నిరంతర విద్యుత్, మంచినీరు, టాయిలెట్స్ సౌకర్యం కల్పించాలని, ముఖ్యంగా దివ్యాంగ అభ్యర్థులు గ్రౌండ్‌ఫ్లోర్‌లో పరీక్ష రాసేలా ఏర్పాట్లు చేయాలని, అవసరం ఉన్న వారికి స్క్రైబ్‌లు అందించాలని ఆదేశించారు. అభ్యర్థులు ఐడెంటిటీ కోసం హాల్‌టికెట్‌తోపాటు ఆధార్, పాన్‌కార్డు లేదా ఇతర ప్రభుత్వ గుర్తింపుకార్డు మాత్రమే తీసుకురావాలన్నారు. సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్, ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించొద్దన్నారు. అభ్యర్థుల హాజరును బయోమెట్రిక్ పద్ధతిలో తీసుకోవాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను సందర్శించాలన్నారు. సమావేశంలో ఆర్డీవో రమేశ్‌రాథోడ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రవికుమార్, కలెక్టరేట్ ఏవో గౌరీశంకర్ పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ : సీపీ

సుబేదారి : గ్రూప్–3 పరీక్షల సందర్భంగా వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని సీపీ అంబర్ కిశోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనరేట్‌లోని 127 పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఆది, సోమవారాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు అమల్లో ఉంటుందన్నారు. ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలను నిషేధించామన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

హనుమకొండ చౌరస్తా : గ్రూప్–3 పరీక్షలకు 17, 18 తేదీల్లో ఆర్టీసీ వరంగల్ రీజియన్ పరిధిలో ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు రీజినల్ మేనేజర్ విజయభాను తెలిపారు. అభ్యర్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు అన్ని బస్‌స్టేషన్లలో 'మే ఐ హెల్ప్ యూ' విచారణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 7గంటల వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని, నగరంలోని ముఖ్యకూడళ్లలో వలంటీర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

మతాల మధ్య చిచ్చుపెడుతున్న బీజేపీ

టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 16 : బీజేపీ కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతున్నదని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం హనుమకొండలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మాట్లాడారు. ఇందిరా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఈ నెల 19న హనుమకొండలోని ఆర్ట్స్‌కాలేజీలో లక్ష మంది మహిళలతో కాంగ్రెస్ విజయోత్సవ సభ నిర్వహిస్తున్నదన్నారు. సీఎంతోపాటు మంత్రులు పాల్గొంటారన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఉన్నత వర్గాలకే ప్రాధాన్యత కల్పిస్తున్నదన్నారు. హైడ్రా ఎవరి స్వార్థం కోసం రాలేదని, హైదరాబాద్‌ను సురక్షితంగా ఉంచాలని తీసుకొచ్చామన్నారు. కిషన్‌రెడ్డిని మూసీ ప్రక్షాళన అవసరమా? లేదా? అని ప్రశ్నించారు. ఎంపీ బలరాంనాయక్, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, కార్పొరేటర్లు పోతుల శ్రీమన్నారాయణ, మామిండ్ల రాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ఆర్ట్స కళాశాల మైదానంలో పరిశీలిస్తున్న కలెక్టర్లు

హనుమకొండ, నవంబర్ 16 : ఈ నెల 19వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను హనుమకొండ, వరంగల్, ములుగు, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సత్యశారద, దివాకర టీఎస్, రిజ్వాన్ బాషా షేక్, రాహుల్ శర్మ, గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే శనివారం పరిశీలించారు. పర్యటన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ఆర్‌అండ్‌బీ ఈఈ సురేశ్‌బాబుపాల్గొన్నారు. అనంతరం కలెక్టర్లు హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు.

రేపు ఇందిరా మహిళా శక్తి మేళా ప్రారంభం

ఈనెల 18న ఇందిరా మహిళా శక్తి మేళాను ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులు, కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, చేనేత వస్త్రాలు, ఫుడ్ స్టాల్స్ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనలో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. స్వశక్తి మహిళలకు అండగా నిలువాలని కలెక్టర్ కోరారు. 19న ఓరుగల్లు స్వశక్తి మహిళలు నేసిన చేనేత వస్త్రాలను అందుబాటులోకి తీసుకొస్తున్నారని తెలిపారు. ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఇందిరా మహిళా శక్తి మేళాను సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నారు. రాత్రి 10 గంటల వరకు ఈ మేళా కొనసాగుతుందన్నారు. ఆర్ట్స్ కళాశాల మెయిన్ ఎంట్రన్స్‌తో పాటు సుబేదారి, రెవెన్యూ కాలనీ నుంచి ఎంట్రెన్స్ ఉంటుందని తెలిపారు.

రాజయ్యపై అసత్య ప్రచారం మానుకోవాలి

వేలేరులో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

వేలేరు/ ధర్మసాగర్, నవంబర్ 16 : స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్యపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి అనుచరులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు, అసత్య ఆరోపణలను ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ వేలేరు, ధర్మసాగర్ మండలాల నాయకులు పేర్కొన్నారు. ఆయా మండల కేంద్రాల్లో శనివారం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే కడియం కాంగ్రెస్ పార్టీలో చేరి ఇంత వరకు ఒక్క అభివృద్ధి పనికి శంకుస్థాపన చేయలేదని విమర్శించారు. వేలేరులో మండల కాంప్లెక్స్ భవనాలకు ఆరు నెలల్లో శంకుస్థాపన చేస్తామని చెప్పి ఏడాది దాటిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన అభివృద్ధి పనులపై కూడా అధికారులతో సమావేశం ఏర్పాటు చేయకుండా జాప్యం చేస్తున్నారన్నారు. కడియం కొంతమంది నాయకులను ఏర్పాటు చేసుకుని మాజీ ఎమ్మెల్యే రాజయ్యపై తప్పుడు ఆరోపణలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. వేలేరు మాజీ జడ్పీటీసీ చాడ సరితారెడ్డి, వైస్ ఎంపీపీ సంపత్, మండల ఇన్‌చార్జి ఇట్టబోయిన భూపతి రాజు, మాజీ సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ కో ఆర్డినేటర్ కొయ్యడ మహేందర్, మండల కో ఆర్డినేటర్ గోవింద సురేశ్, ధర్మసాగర్ మండల ఇన్‌చార్జి కర్ర సోమిరెడ్డి, లాల్‌మహ్మద్, నాయకులు ఇట్టబోయిన సంపత్, మారబోయిన రాజు, బొడ్డు ప్రభుదాస్, లక్క శ్రీనివాస్, సుధాకర్, కమలేశ్, జుబేదా, లక్ష్మి, ప్రతాప్, దయాకర్, బాలరాజు, రమేశ్ యాదవ్, సుదర్శన్ పాల్గొన్నారు.

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కేటాయించాలి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం బాధ్యులు

న్యూశాయంపేట, నవంబర్ 16 : బీసీల రిజర్వేషన్లలో ముదిరాజ్‌ల జనాభాకు తగినట్లుగా వాటా ఇవ్వాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ అన్నారు. శనివారం హంటర్‌రోడ్డులోని తెలంగాణ ముదిరాజ్ మహాసభ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ఆదేశాల మేరకు అర్బన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బయ్య స్వామి, పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో మహాసభ దశాబ్ది ఉత్సవాలు, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా కరపత్రాలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 21న ప్రతి గ్రామం, పట్టణం, జిల్లా కేంద్రాల్లో ముదిరాజ్ జెండా ఎగురవేయాలని, ర్యాలీలు తీసి ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. మహాసభ జిల్లా అధ్యక్షుడు బండి సారంగపాణి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు జోరుక సదయ్య, జనగామ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చీఫ్ ప్రమోటర్లు బుస్సా మల్లేశం, చొప్పరి సోమయ్య, నీలరాజు, ఎన్ఆర్ఐ విభాగ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, అర్బన్ జిల్లా యూత్ అధ్యక్షుడు దువ్వ నవీన్, పోలు అమర్చంద్ పాల్గొన్నారు.

మైనార్టీలను ఓట్ల కోసమే వాడుకున్న కాంగ్రెస్

- **బీఆర్ఎస్ మాత్రమే సెక్యులర్ పార్టీ**
- **రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్**

హనుమకొండ, నవంబర్ 16 : కాంగ్రెస్ పార్టీ మైనార్టీలను ఓట్ల కోసమే వాడుకుందని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. బీఆర్ఎస్ మాత్రమే సెక్యులర్ పార్టీ అని అన్నారు. ఎన్నికల ముందు మైనార్టీ డిక్లరేషన్ అని హామీ ఇచ్చి మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీలు ఒకటేనని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మైనార్టీ రుణాలు మాయమయ్యాయన్నారు. బీఆర్ఎస్ పాలనలో మంజూరైన మైనార్టీ రుణాలను సైతం కాంగ్రెస్ నిలిపివేసిందని ఆరోపించారు. మైనార్టీల సంక్షేమాన్ని అమలు చేయడం, హక్కులను కాపాడడంలో రేవంత్‌రెడ్డి విఫలమయ్యారని విమర్శించారు. కాళోజీ కళాక్షేత్రం పేరును ఉర్దూలో సైతం అధికారికంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మైనార్టీలు సాధించుకున్న షాదీఖానా నిర్మాణం ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. మైనార్టీల మేలుకోరేది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. నయీమొద్దీన్, సయ్యద్ మసూద్, ఇస్మాయిల్, ఖలీల్, తస్లీమ్, గౌస్ ఖాన్, అహ్మద్, అబిద్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఇంతియాజ్

దక్షరెడ్డికి బాలకళారత్న అవార్డు

అవార్డు అందుకుంటున్న దక్షరెడ్డి

న్యూశాయంపేట, నవంబర్ 16 : నగరంలోని కనకదుర్గ కాలనీకి చెందిన రొడ్డ దక్షరెడ్డి ప్రతిష్టాత్మక బాలరత్న అవార్డు అందుకుంది. బాలల దినోత్సవం సందర్భంగా ఈనెల 14 నుంచి 16 వరకు తెలుగు ఉమ్మడి రాష్ట్రాలకు చెందిన కూచిపూడి నృత్య కళాకారులకు గుంటూరు బాల కళా వేదికలో కాజా సత్యవతి దేవి, నరసింహారావు స్మారక కూచిపూడి డాన్స్ ఒలింపియాడ్ పోటీలు జరిగాయి. దక్షరెడ్డి నృత్య ప్రదర్శన చేసి నిర్వాహకుల మన్ననలు పొందింది. నిర్వాహకులు బాల రత్న అవార్డు, జ్ఞాపికతో ఆమెను సన్మానించారు.

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

WANTED TELECALLERS

jobs Apply Now!

★URGENT REQUIREMENT for ICICI HDFC AXIS INDUSIND BANK'S DSA PERSONAL LOANS EXPERIENCE AND FRESHER FEMALE TELE-CALLERS SALARY+INCENTIVESJOB LOCATION: HANAMKONDA, CONT: +91 9398286149.
NTW-7705

WANTED HOSPITAL STAFF

★Operation Theater Boys, Medical Shop Assts. & Computer Operators/Administrators /Supervisors Required Cont: Guardian Hospital, Mulugu 'X' Road, Wgl. 12 to 2 pm
NTW-450

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All

TO-LET

★Commercial Building 3 Floors + Penthouse for Rent, Beside Akshaya Hotel, Jangaon. Ph: 8099573388.
NT-98831

RENT

★3 floors building for rent, each floor has 3600sqft Ground floor for parking place available, opp:ASM DEGREE & PG WOMENS COLLEGE,Fort Road Warangal M: 9849987808/8309884828.
NTW-17373

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

పుస్తక ప్రదర్శనను సందర్శించిన రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 16 : హనుమకొండ అశోకా కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన నవచేతన పుస్తక ప్రదర్శనను శనివారం రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ రియాజ్ సందర్శించారు. నవచేతన పబ్లిషింగ్ హౌస్ ప్రచురించిన సుంకిరెడ్డి నారాయణరెడ్డి రచించిన తెలంగాణ చరిత్ర పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ప్రముఖ న్యాయవాది ఏరుకొండ జయశంకర్ రచించిన చెదిరిన స్వప్నం రాజీవ్ పుస్తకాన్ని జయశంకర్‌తో కలిసి ఆవిష్కరించారు. నవచేతన బుక్ హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, న్యాయవాది ఏరుకొండ జయశంకర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నాగరాజు, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

టామ్ కామ్ జాబ్ మేళా

ఎల్కతుర్తి, నవంబర్ 16 : తెలంగాణ ప్రభుత్వ కార్మికశాఖ, టామ్ కామ్ కంపెనీ సంయుక్తంగా ఎల్కతుర్తిలో జిల్లా ఉపాధి అధికారి మల్లయ్య శనివారం జాబ్‌మేళా నిర్వహించాయి. టామ్ కామ్ కంపెనీ 20దేశాల్లో ఉందని, అర్హులకు ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. వివిధ ఉద్యోగాల కోసం 139 దరఖాస్తులు వచ్చినట్లు ఆ కంపెనీ ప్రతినిధులు పవన్, వివేక్ తెలిపారు. హైదరాబాద్‌లో ఇంటర్వ్యూలో ఎంపిక చేయనున్నట్లు చెప్పారు.

నిట్‌లో ఇంజినీరింగ్ సింపోజియం

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 16 : వరంగల్ నిట్, ఇండియన్ నేషనల్ అకాడమీ ఆఫ్ ఇంజినీరింగ్ (ఐఎన్ఏఈ) సంయుక్తంగా 18వ నేషనల్ ఫ్రాంటియర్స్ ఆఫ్ ఇంజినీరింగ్ సింపోజియం నిర్వహించారు. అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి, ఐఎన్ఏఈ వైస్ ప్రెసిడెంట్ శివాజీ చక్రవర్తి, నిట్ డీన్ (రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్) శిరీష్ సోనావానే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్‌లో తాజా పరిశోధనలను పంచుకునేందుకు సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ ఆలోచనలకు రూ.40వేలు, రూ.20వేల నగదు బహుమతులు అందజేస్తారని చెప్పారు. ఐఎన్ఏఈ అధ్యక్షుడు ఇంద్రనీల్ మన్నా, ఉపాధ్యక్షుడు శివాజీ చక్రవర్తి హాజరుకానున్నట్లు తెలిపారు.

గ్రంథాలయంలో వక్తృత్వ పోటీలు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 16 : హనుమకొండలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ కార్యదర్శి శశిజాదేవి ప్రారంభించారు. ప్రభుత్వ ప్రాక్టీసింగ్ స్కూల్, మర్కజీ, సెయింట్ గ్యాబ్రియల్, ఆర్యభట్ట స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు. గ్రేడ్–1 డిప్యూటీ లైబ్రేరియన్ కరుణకుమారి, గ్రేడ్–2 లైబ్రేరియన్ మన్సూర్, గ్రేడ్–3 లైబ్రేరియన్ పురుషోత్తంరాజు, జూనియర్ అసిస్టెంట్ సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

రాజేశ్ వద్ద ఆయన తల్లి

తేజస్ కుమార్ వద్ద తల్లి

ఎఫ్ఐఆర్ నమోదు సరే.. అరెస్టు ఎప్పుడో?

స్విగ్గీ డెలివరీ బాయ్ కేసు పట్టించుకోని పోలీసులు

నయింనగర్, నవంబర్ 16 : స్విగ్గీ డెలివరీ బాయ్స్‌పై దాడి చేసిన వారిపై కేయూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి గాలికి వదిలేశారు. ఈనెల 7న దాడి చేస్తే రెండు రోజుల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఇంతవరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలకు దారితీస్తున్నది. ఐదులపురం రాజేశ్‌కుమార్, తేజస్ కుమార్‌పై పలువురు దాడి చేయగా, బాధితులు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు. కాగా, బాధితులకు అండగా నిలవాల్సిన పోలీసులు పట్టించుకోకుండా కాలక్షేపం చేస్తున్నారని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. బేరసారాల కోసం ఆగుతున్నారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేసుపై సీఐ రవికుమార్‌ను వివరణ కోరగా, నిందితులపై అటెమ్ట్ మర్డర్ కేసు నమోదు చేశామని, త్వరలోనే అరెస్టు చేస్తామని చెప్పారు.

శనిగరం రామాలయంలో చోరీ

కమలాపూర్, నవంబర్ 16 : మండలంలోని శనిగరం రామాలయంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. తాళం పగులకొట్టి దుండగులు ఆలయంలోని పంచలోహ ఉత్సవ విగ్రహాలు, అమ్మవారి పుస్తెలు ఎత్తుకెళ్లారు. తెల్లవారి పూజలు చేసేందుకు వచ్చిన పూజారి వేసిన తాళం పగులకొట్టి ఉండడం, విగ్రహాలు కనబడకపోవడంతో గ్రామస్తులకు తెలిపాడు. ఆలయాన్ని పరిశీలించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ హరికృష్ణ, ఎస్సై వీరభద్రరావు ఆలయాన్ని పరిశీలించారు.

ఆటో చోరీ కేసులో నిందితుడి రిమాండ్

కాజీపేట, నవంబర్ 16 : ఆటో చోరీ కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మడికొండకు చెందిన భూక్యా రాజేశ్ ఈ నెల 5న తన ఆటోలో రహ్మత్‌నగర్‌లో కిరాణా సరుకులు తీసుకునేందుకు వచ్చి డీలక్స్ బార్ అండ్ రెస్టారెంట్ సమీపంలో పార్క్ చేశాడు. కిరాణా సరుకులు తీసుకుని వచ్చేసరికి ఆటో కనిపించలేదు. దీంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై శివకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కడిపికొండ బ్రిడ్జి సమీపంలో శనివారం వాహన తనిఖీలు చేస్తుండగా ఓ ఆటోడ్రైవర్ పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించగా పట్టుకున్నారు. ఆ ఆటో రాజేశ్‌దిగా గుర్తించినట్లు చెప్పారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా పేరు మాటేటి రమేశ్, ఊరు కమలాపూర్ అని, దొంగిలించిన ఆటో హైదరాబాద్‌లో అమ్మడానికి తీసుకెళ్తున్నట్లు చెప్పాడన్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి

ఐనవోలు, నవంబర్ 16 : మండలంలోని పంథిని గ్రామంలో నాలా, ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పట్టా చేయించుకున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తూ డిప్యూటీ తహసీల్దార్ అనిల్‌కుమార్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారు మాజీ సర్పంచ్ బరిగెల సదానందం, ముంజ ఎల్లయ్య, ముంజ ఉప్పలయ్య, ముంజ కుమారస్వామి, బిర్రు సతీశ్, దాట్ల మహేశ్, జన్ను సురేశ్, జన్ను ప్రణయ్, బరిగెల శివ ఉన్నారు.

'కిట్స్'లో గ్రాడ్యుయేషన్ డే ప్రారంభం

హసన్‌పర్తి, నవంబర్ 16 : కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో 41వ గ్రాడ్యుయేషన్ డే శనివారం ప్రారంభిచామని కిట్స్ చైర్మన్ కెప్టెన్ లక్ష్మీకాంతారావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ అకాడమిక్ అండ్ కరిక్యులర్ యాక్టివిటీల్లో 28 మంది విద్యార్థులకు బంగారు పతకాలు, అవార్డులు అందజేసినట్లు చెప్పారు. కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ మల్లారెడ్డి మాట్లాడారు. ఇండియా బ్రాండ్ ఈక్విటీ ఫౌండేషన్ ప్రకారం ఐటీ రంగం విలువ భారత జీడీపీలో 7.5గా ఉందని, టెక్నాలజీ రంగంలో అపారమైన ఉద్యోగావకాశాలు ఉన్నాయని వివరించారు. కోశాధికారి నారాయణరెడ్డి, కిట్స్ సభ్యుడు సతీశ్‌కుమార్, పీఆర్‌వో ప్రభాకరాచారి పాల్గొన్నారు.

'సిరికొండ'ను సన్మానించిన నాయకులు

సిరికొండను సన్మానించిన బీఆర్ఎస్ సీనియర్ నేత ప్రభాకర్

శాయంపేట, నవంబర్ 16 : బీఆర్ఎస్ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారిని పలువురు బీఆర్ఎస్ నేతలు శనివారం సన్మానించారు. బుగులోని జాతరకు వచ్చిన సందర్భంగా మండలంలోని సూరంపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు అడుప ప్రభాకర్ సిరికొండను కలిసి సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు అడుప రవీందర్, కొత్తగట్టు సాయి, గుర్రం అకాశ్, శానం కుమారస్వామి పాల్గొన్నారు.

బడిలో కొండచిలువ కలకలం

శాయంపేట, నవంబర్ 16 : నేరేడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొండచిలువ శనివారం కలకలం రేపింది. పాఠశాలలో తాగునీటి సౌకర్యం కల్పించేందుకు గుంత తీశారు. దాని చుట్టూ సిమెంట్ రింగులు పోశారు. శనివారం ఉదయం నీటి క్యూరింగ్‌కు వచ్చిన వాళ్లు గుంతలో కొండచిలువ ఉన్నట్లు గుర్తించారు. ములుగు అటవీశాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వగా, తమ పరిధి కాదని వాళ్లు రాలేదు. జూపార్కు వాళ్లకు సమాచారం ఇచ్చినా ఫలితం లేకపోయింది. గ్రామస్తులు కర్రల సాయంతో గుంతలోని కొండచిలువను బయటకు తీసి ఊరవతల వదిలిపెట్టారు.

రైల్వే ఏరియాలో రీల్స్ చేస్తే ఇక కేసులే..

కాజీపేట, నవంబర్ 16 : రైళ్లు, రైల్వేస్టేషన్ ప్రాంగణంలో ఇకపై రీల్స్ చేస్తే కేసులు నమోదు చేస్తామని జీఆర్పీ, ఆర్పీఎఫ్ సీఐలు రామ్మూర్తి, సంజీవరావు హెచ్చరించారు. శనివారం వారు మాట్లాడుతూ రైల్వే ఏరియాలో రీల్స్ చేసే వారిపై కేసులు పెట్టాలని రైల్వే బోర్డు ఆదేశాలను జారీ చేసిందని పేర్కొన్నారు. చాలామంది రైల్వే ప్రాంగణం, కోచ్‌లలో ప్రమాదకరంగా రీల్స్ చేస్తూ ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్నారన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 16 : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజీ ఎదుట ఆందోళన చేపట్టారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేక విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యారంగ సమస్యలపై స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్, మల్లేశ్, భరత్, అజయ్, సాయికుమార్, సందీప్, ప్రశాంత్, రాహుల్, సూరత్ పాల్గొన్నారు.

ఎనిమిది ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ఐనవోలు, నవంబర్ 16 : ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న 8 ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని వనమాలకనపర్తి మీదుగా ఇసుక రవాణా చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఎస్సై శ్రీనివాస్, పోలీసు సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహించారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న 8 ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ట్రాక్టర్ ఓనర్లు, డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

శతాధిక వృద్ధురాలి మృతి

మల్లమ్మ(ఫైల్)

ఐనవోలు, నవంబర్ 16 : మండలంలోని ఒంటి మామిడిపల్లి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు ఎర్ర మల్లమ్మ(108) శనివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మల్లమ్మకు ఒక కొడుకు, కుమార్తె కాగా, వీరు గతంలో మృతి చెందారు. మల్లమ్మ మనవడు లింగయ్య వద్ద ఉండేది. మల్లమ్మ వార్డు మెంబర్‌గా, మల్లికార్జునస్వామి దేవస్థాన డైరెక్టర్‌గా సేవలందించినట్లు తెలిపారు.

ఐదు గ్యారెంటీలు అమలు చేయాలి

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 16 : ఉచిత విద్య, వైద్యం, ఇల్లు, భూమి, ఉపాధి' ఈ ఐదు గ్యారెంటీలు అమలు చేయాలని ధర్మసమాజ్ పార్టీ(డీఎస్పీ) జిల్లా అధ్యక్షుడు మంద రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 18న కలెక్టర్‌కు వినతి పత్రం, 19, 20న తహసీల్దార్లకు వినతి, 25న కలెక్టరేట్ వద్ద ధర్నా, 27, 28న తహసీల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా, డిసెంబర్ 2 నుంచి 6 వరకు కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్షలు, 9 నుంచి 12 వరకు మండలాల్లో నిరాహార దీక్షలు, 16 నుంచి జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు, రీజినల్ ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో పోరాడనున్నట్లు తెలిపారు. చుక్క రత్నాకర్, మైదం రవి, కొట్టె యేసులు పాల్గొన్నారు.